# మెచ్చిన కారుకు నచ్చిన నంబరు

## రవాణా శాఖకు కాసుల వర్షం కురిపిస్తున్న ఫ్యాన్సీ నంబర్లు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఫ్యాన్సీ నంబర్ల రవాణా శాఖకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆదాయం వస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 56 రవాణా శాఖ కార్యాలయాలుండా, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధి లోనే ఫ్యాన్సీ నంబర్లకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.90 కోట్ల వరకు ఆదాయం లభిస్తే గ్రేటర్ హైదరాబాద్ 3 జిల్లాల రవాణా శాఖ కార్యాలయాల్లో సుమారు రూ.74 కోట్లు ఆదాయం సమకూరడం విశేషం. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.100 కోట్లకు చేరుకునే అవకాశముందని రవాణాశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.పుట్టినరోజు, పెళ్లిరోజు, అదృష్ట సంఖ్య ఇలా తమ జీవితంలో ముఖ్యమైన నంబర్లను (ఫ్యాన్సీ) వాహనదారులు లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. కొందరు ప్రత్యేకమైన నంబర్ ను హోదాగా భావించడం, మరి కొందరు న్యూమరాలజీని నమ్మి ఆ నంబర్‌తో తమకు అంతా కలసివస్తుందనుకునేవారు ఇలా ఇలా ఏది ఏమైనా తమ వాహనానికి మాత్రం ఫ్యాన్సీ నంబర్ నంబర్ ఖచ్చితంగా ఉండాల్సిందే అని అనుకుంటున్నారు. దీంతో పోటీ భారీగా పెరిగిపోతుంది. అదికాస్త నంబర్ కొనుగోలుపై ప్రభావం చూపిస్తుంది. ప్రస్తుతం ఫ్యాన్సీ నంబర్ల ట్రెండ్ కొనసాగుతుంది. దీంతో ఫ్యాన్సీ నంబర్ల క్రేజ్ అమాంతంగా పెరిగిపోయింది.ఒక్కో నంబర్ లక్షల రూపాయలు పలుకుతుంది. ధర ఎంతైనా చెల్లించి ఫ్యాన్సీ నంబర్ ను వాహనదారులు సొంతం చేసుకుంటున్నారు. ముఖ్యంగా 1,6, 9,99,999,9999 నంబర్లకు భారీగా డిమాండ్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎక్కువ మంది వాహనదారులు తమ వాహన నంబర్ ప్రారంభం నుంచి చివరి వరకు క్రమేపీ పెరుగుతూ పోవాలని కూడా కోరుకుంటున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. తద్వారా సాధారణ నంబర్లకు కూడా డిమాండ్ పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.సంపన్నులు అధికంగా ఉండే ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ పరిధిలో ఫ్యాన్సీ నంబర్లకు డిమాండ్ ఓ రేంజ్‌లో ఉంటుంది. ఈ కార్యాలయం సిరీస్ నంబరు 09 కావటంతో ఇక్కడి ఫ్యాన్సీ నంబర్ల కు బాగా డిమాండ్. 1, 9, 99, 999, 9999 దక్కించుకునేందుకు వాహనదారులు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సంవత్సరం 9999 నంబరుకు ఓ వాహనదారుడు వేలంలో రూ.25.5 లక్షలు వెచ్చించి నంబరును దక్కించుకున్నాడు. ఫ్యాన్సీ నంబర్ల కోసం వేలంలో పాల్గొనేందుకు గరిష్ఠ మొత్తం రూ.50 వేలు, అయితే కనిష్ఠంగా రూ.5వేలు. ఫీజు రూపంలో చెల్లించే మొత్తం కన్నా వేలం ద్వారా వచ్చిన అధిక మొత్తం ప్రభు త్వ ఖజానాకు జమ కావడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్‌లో ప్రత్యేక నంబర్ల కో సం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 73,463. ఫీజు రూపంలో రూ.32.57 కోట్లు వస్తే, వేలం ద్వారా ప్రభుత్వానికి అదనంగా సమకూరిన మొత్తం రూ.40.99 కోట్లు.

# అబ్బురపరిచిన శ్రీకృష్ణకుచేల పౌరాణిక పద్యనాటకం

**రవీంద్రభారతి, డిసెంబరు 20 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్యల సౌజన్యంతో శివాని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ పదిహేనవ వార్షికోత్సవ సంబరాలను పురస్కరించుకొని నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తొమ్మిది రోజులపాటు జరుగుతున్న తెలంగాణ రాష్ట్రస్థాయి పద్యనాటక పోటీల్లో 9వ ఆఖరిరోజు శుక్రవారం ఎండి సలీం మహబూబ్‌నగర్ వారిచే కృష్ణకుచేల పద్యనాటకం; పుచ్చ సాంబశివారెడ్డిచే పాండవుల సీను; చంపాపేట వారిచే భగవద్గీత పారాయణము; విష్ణు సహస్ర నామ పారాయణము; బెంగళూరు చిన్నారి కళాకారిణులు సహాన, రాశి, సుచిత్ర, తిరుషి తదితరులచే భరతనాట్య ప్రదర్శనలు కనువిందుగా జరిగాయి. తొమ్మిదిరోజులపాటు జరిగిన పద్యనాటక ప్రదర్శనల పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనలుగా న్యాయనిర్ణేతలచే ఎంపిక చేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడడు బాపనపల్లి పరమేశ్వర్, గౌరవాధ్యక్షుడు శిల్పారెడ్డి, ఎండి పాండవుల హరిప్రసాద్, సలహాదారు శివన్నారాయణ, డా. వేముల లోకేష్ తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

శ్రీకృష్ణ కుచేల పద్య నాటకంలో ఒక దృశ్యం

# కేబుల్ తెగి పడిపోయిన రెస్టారెంట్ లిఫ్టు

## నలుగురికి గాయాలు - గచ్చిబౌలిలో కేసు నమోదు

**గచ్చిబౌలి, డిసెంబరు 20 ప్రభాతవార్త**

రెస్టారెంట్‌లో రాత్రి భోజనం చేసేందుకు వెళ్లిన వారు అనుకోని ప్రమాదంలో గాయాలపాలయ్యారు. భవనం ఆరవ అంతస్థులో ఉన్న రెస్టారెంట్‌కు వెళ్లేందుకు లిఫ్టు ఎక్కగా, లిఫ్టు కేబుల్ వైరు తెగి కిందపడడంతో అందులో ఉన్నవారు గాయపడ్డారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబందించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. పటాన్‌చెరుకు చెందిన సందీప్ కుమావత్(22), హరికిష్ణలు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ఈనెల 19వ తేదీన అర్థరాత్రి 1.30 ప్రాంతంలో గచ్చిబౌలి డిఎల్ఎఫ్ రోడ్డులో ఉన్న క్లౌడ్ కిచెన్ రెస్టారెంట్‌కు వెళ్లారు. ఆరో అంతస్థులో ఉన్న రెస్టారెంట్‌కు వెళ్లేందుకు భవనం లిఫ్టును వీరు నలుగురు ఎక్కగా, ఐదవ అంతస్థులో మరికొందరు ఎక్కారు. ఈ క్రమంలో ఆరవ అంతస్థుకు వెళ్తుండగా ఒక్కసారిగా లిఫ్టు కేబుల్ వైర్ తెగి లిఫ్టు కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో లిఫ్టులో ఉన్న వారు గాయాలపాలయ్యారు. సందీప్ కాలుకు తీవ్ర గాయమై ఫ్రాక్చర్ అయ్యింది. లిఫ్ట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని సందీప్ తండ్రి గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఐకియా వాహనంలో గంజాయి సరఫరా

### -సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఇస్తున్న డ్రైవర్లు

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త**

ఐకియా అంటే ఫర్నీచర్ అమ్మకాలకు బ్రాండ్ అంబాసిడర్. హైదరాబాద్ ఐకియా కంపెనీలో కొనుగోలు చేసిన ఫర్నీచర్ ఐటమ్స్ వ్యాన్లలో సరఫరా చేసి.. తిరుగు ప్రయాణంలో గచ్చిబౌలి ప్రాంతంలో పనిచేసే ఐటి ఉద్యోగులతో సంబంధాలు పెట్టుకొని వారికి గంజాయి సరఫరా చేస్తూ అదనపు ఆదాయం సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో వారిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టెలికాంనగర్, గచ్చిబౌలి ప్రాంతంలోని జీహెచ్ఎంసీ పార్కు ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఐకియా సరుకులు రవాణ చేసే వ్యాన్లో తనిఖీలు నిర్వహించగా 1.12 కేజీల గంజాయి పట్టుబడింది. ఐకియా వాహనాల డ్రైవర్లు గచ్చిబౌలి ప్రాంతంలోని ఉన్న వ్యక్తులకు గంజాయి తీసుకువచ్చి ఇస్తుంటారు. కాగా గంజాయి అక్రమ రవాణదారులు ఫర్నీచర్ రవాణ చేసే వ్యాన్ డ్రైవర్లను వినియోగించుకున్నారు. గంజాయి సరఫరా చేసిన మహేష్, సిద్దు అనే వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ నాగర్ కర్నూల్‌కు చెందిన వారిగా గుర్తించారు. గంజాయిని పట్టుకున్న వారిలో ఎస్సై జ్యోతి, హెడ్కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్లు లేఖ సింగ్, కార్తీక్, రాంచందర్లు ఉన్నారు. కాగా గంజాయిని పట్టుకున్న ఎస్‌టిఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలా సన్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ భాస్కర్, డీఎస్పీ తిరుపతి యాదవ్ అభినందించారు

## నాలా కాల్వలో పడి యువకుడు మృతి..

**పేట్ బషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** మద్యం మత్తులో నాలా కాల్వలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీడిమెట్ల జయరాంనగర్ కాలనీకి చెందిన కుమ్మరి రాజు (27) గ్యాస్ కంపెణీలో రోజువారి కూలీ పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడు. ఈ నెల 19న రాత్రి ఇంట్లో నుండి 10 గంటలకు బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఎప్పటి మాదిరిగానే వస్తాడని కుటుంబ సభ్యులు గమనించలేదు. కాగా శుక్రవారం మధ్యాహ్నా సమయంలో కుత్బుల్లాపూర్‌కు వెళ్లే దారిలో ఉన్న లిక్కర్ మార్ట్ సమీపంలో ఉన్న చిన్న నాలా కాల్వలో పడి ఉండడాన్ని స్థానికులు గమనించి మృతుడి సోదరుడు సంతోష్‌కు ఫోన్ చేసి తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు నాలా వద్దకు వెళ్లి చూడగా రాజుగా తేలింది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ మార్చురీకి తరలించారు. కాగా మృతుడు రాజు మద్యానికి బానిసకావడం పట్ల నిత్యం మద్యం మత్తులో ఉండేవాడని, దాని కారణంగా నాలా కాల్వలో పడడం.. ద్వారా మృతి చెంది ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చోరీలకు పాల్పడుతున్న జంట అరెస్టు

**కంటోన్మెంట్,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** భార్య,భర్తలిద్దరు మద్యం సేవించి తాగిన మత్తులో ఓ ప్రయాణికుని బ్యాగ్‌ను లాక్కొని పారిపోతున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించగా, పోలీసులపై, పోలీస్ వాహనంపై దాడి చేసిన సంఘటన గురువారం రాత్రి గోపాలపురం పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నరేశ్ ..వివరాల ప్రకారం బాలనగర్‌కు చెందిన లక్ష్మి 25,రమేశ్ నాయుడు (30)లు సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద నివాసం ఉంటున్నారు. భార్య, భర్తలిద్దరు పీకలదాక మద్యం సేవించి సికింద్రాబాద్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వీరు న్యూసెన్స్ చేయడంతో పాటు ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళ్తుండగా అతని వద్ద బ్యాగ్‌లో ఉన్న వెయ్యిరూపాయల నగదు లాక్కొని పారిపోతున్నారు. గమనించిన సైదారావ్ మరొకరి సహాయంతో వారి ఇరువురిని పట్టుకొని గోపాలపురం పోలీసులకు అప్పగించారు. వీరిని అరెస్టు చేసి శు క్రవారం రిమాండ్‌కు తరలించారు

# మహిళా సాధికారిత సాధించేందుకు అధికారులు కృషి చేయాలి

### -అర్హులైన మహిళలను స్వయం సహాయ బృందాల్లో చేర్పించాలి

### -కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** నగరంలో మహిళా సాధికారత సాధించేందుకు అధికారులు కృషి చేయాలని కమీషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్ లో ఎస్టేట్, అర్బన్ కమ్యూనిటీ విభాగం అడిషనల్ కమిషనర్లు, ప్రాజెక్టు అధికారులతో పాటు జోనల్ పిఓలు, అసిస్టెంట్ ఎస్టేట్ అధికారులతో ఆశాఖల ప్రగతి పై కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళా సాధికారత సాధించేందుకు నగరంలో అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్పించి వారికి బ్యాంక్ లింకేజి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే క్రమంలో మొత్తం 7వేల మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ నెలకొల్పేందుకు నగర వ్యాప్తంగా 410 కోట్ల రూపాయలతో 6000 వ్యక్తిగత ఎంటర్ ప్రైజేస్, మరో 1000 గ్రూప్ ఎంటర్ ప్రైజేస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో పిఓలు, డిపిఓ లు సర్కిల్ వారీగా సిఓ, ఆర్‌పి వారీగా టార్గెట్ నిర్ణయించి అట్టి లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 1062 కొత్త గ్రూప్ లను ఏర్పాటు చేసినట్లు అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి వివరించగా నగరంలో సుమారు 24 లక్షల గృహాలు ఉన్నాయని ఒక్కొక్క ఇంటికి ఒక మహిళ ను హెచ్ఎస్‌జి గ్రూప్ లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా ఆర్థిక సామాజికంగా అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం ఆర్థికాభివృద్ధి చెందే వెసులుబాటు ఉంటుందన్నారు. షెల్టర్ హోమ్‌లను పిఓలు ఎప్పటికప్పుడు పరిశీలించి కనీస అవసరాల పై దృష్టి సారించాలని అవసరమైతే సిఎస్ఆర్ పద్ధతి ద్వారా నిరుపేదలకు సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బ్యాంక్ లింకేజి, నూతన గ్రూప్‌ల ఏర్పాటు, ఇందిరా మహిళా శక్తి స్కీమ్ ప్రగతి పై ప్రతి వారం సర్కిల్ వారీగా సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ధ్వని ఉన్నంతకాలం ఘంటసాల స్వరం

**-సినీనటులు కోట శ్రీనివాసరావు**

స్వరగాన ధురీణ వి.ప్రభాకరరావును సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ధ్వని ఉన్నంతకాలం ఘంటసాల స్వరం సజీవంగా ఉంటుందని సుప్రసిద్ధ సినీనటులు కోట శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా సీనియర్ గాయకులు, స్వరగాన ధురీణ వి.ప్రభాకరరావుకు ఆత్మీయ సత్కరించే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ కుమారి. ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో పూర్వ మైన్స్ డైరెక్టర్, మహర్షి విల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వీడి. రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోట శ్రీనివాసరావు హాజరై ప్రభాకరరావును సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలలో భాగంగా ఎం.వి.రమణకుమారి. ఎంవి.సుబ్బలక్ష్మి స్వర సారథ్యంలో గాయనీ గాయకులు ఎంఆర్.శశిరేఖ, కనక, నిర్మల, దికర్, ఖాసీమ్, విజయకుమార్, కమలాకర్‌లు అద్భుతంగా గానం చేశారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఘంటసాల గంధర్వ గాయకుడు అని అన్నారు. ఘంటసాల ఆయన మరణించేంతవరకు గాయకుడిగా ఉంటూ వందకుపైగా సంగీత దర్శకత్వం వహించి చరిత్ర సృష్టించారన్నారు. తెలుగు పద్యం ఉన్నం కాలం ఘంటసాల, మాధవపెద్ది సత్యం పేర్లు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. పెద్దగుమ్మడి కాయంత టాలెంట్ ఉంటే చాలదు, ఆవగింజ అంత అదృష్టం కూడా ఏరంగంలో కూడా ఉండాలన్నారు. విడి.రాజగోపాల్ మాట్లాడుతూ గొప్ప నటుడు కోట శ్రీనివాసరావు అని, తెలుగు మాండలికంలో పేరు తెచ్చుకున్న నటుల్లో కోట శ్రీనివాసరావు ప్రముఖ స్థానంలో ఉంటారన్నారు. ఆయన ఏపాత్రలోనైనా జీవించి నటించారన్నారు.

# జిహెచ్ఎంసి ఆస్తులన్నీ కంప్యూటరైజ్ చేయండి

సమావేశంలో మాట్లాడతున్న కమిషనర్ ఇలంబర్తి, అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి తదితరులు

**-లీజుల వివరాలు సేకరించి.. వినియోగించేది..లేనిది పరిశీలించాలి**

**-అద్దె చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లో జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశం**

**హైదరాబాద్, డిసెంబరు 20,ప్రభాతవార్త:** నగర వ్యాప్తంగా ఉన్న జిహెచ్ఎంసి ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రార్ ఏర్పాటుచేసి దాని ప్రకారంగా కంప్యూటరైజ్ చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. ఆస్తులకు సంబంధించిన లీజు పూర్తయిన, ఇంకా కొనసాగుతున్నట్లు వివరాలను సేకరించి వారందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. లీజుకు తీసుకున్న వ్యక్తి వినియోగించుకుంటున్నారా లేదా ఇతరులు ఉపయోగించుకుంటున్నారా అని క్షేత్ర స్థాయిలో జోనల్ అసిస్టెంట్ ఎస్టేట్ అధికారులు విచారించి నివేదిక అందజేయాలన్నారు. ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రార్ తప్పని సరిగా ఉండాలని, ఆస్తులు కంప్యూటరైజ్ చేసి అందులో పూర్తి వివరాలు ఉండాలని లీజు ఎప్పటి వరకు ఉంది, ఎప్పుడు పూర్తవుతుంది వివరాలు పూర్తి సమాచారం ఉండాలన్నారు. ఆస్తులు కంప్యూటర్‌లోనే ప్రజలకు పూర్తి వివరాలు తెలియాలని అధికారులను ఆదేశించారు. లీజు మార్కెట్ రేటు ప్రకారంగా కేటాయింపు జరుగాలని, లీజు పూర్తయిన ఇంకా కొనసాగుతున్న వివరాలను పూర్తి నివేదిక అందజేయాలన్నారు. అలాగే కంప్యూటర్ చేసేందుకు అవసరమైన డెడికేటెడ్ డెవలపర్ ను ఏర్పాటు చేసుకోవాలని ఐటీ ఆధికారులను ఆదేశించారు. అద్దె చెల్లింపు కూడా ఆన్‌లైన్ ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కొక్క ఆస్తికి ఒక ఐడి కేటాయించాలన్నారు. అసలు జిహెచ్ఎంసి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో క్షేత్ర స్థాయి అధికారులు తెలుసా అని కమిషనర్ ప్రశ్నించారు. అదే విధంగా కమ్యూనిటీ హాల్స్ ఎక్కడెక్కడ ఉన్నాయి, ఎవరి ఆధీనంలో ఉన్నాయో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలన్నారు. వీటిని కూడా కంప్యూటరైజ్ చేసి లోకేషన్ కూడా పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హాల్స్ వినియోగంలో ఉన్నాయా? ఎవరి ఆధీనంలో ఉన్నాయో వివరాలను సేకరించి అందజేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమీషనర్ సి. చంద్రకాంత్ రెడ్డి, యుసిడీ , ప్రాజెక్టు డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.సురేష్ కుమార్, 30 సర్కిళ్ల ప్రాజెక్ట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

**వంజగుట్ట, డిసెంబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలు ముఖ్యంగా హైదరాబాద్ నగర ప్రజలు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సంకల్పం తీసుకోవాలని రాష్ట్రమంనరతి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం బంజారా హిల్స్‌లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమాండ్ కంట్రోల్‌రూం వెనుక భాగంలో పెద్ద ఎత్తున ప్లాంటేషన్ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే కాలంలో హైదరాబాద్‌ను కాలుష్యం నుండి రక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఏర్పడిందని,వలసలు పోయి వేరే దగ్గర బతికే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు.కాలుష్యాన్ని నివారించడానికి వాహనాలకు ఈవీ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్ నగరంలో అన్ని వాహనాలు ..ఆర్టీసీ బస్‌లు, ఇతర వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామన్నారు. కాల పరిమితి పూర్తి చేసుకున్న జీహెచ్ఎంసీ వాడే వాహనాలు స్క్రాప్‌కిచ్చి ఈవీ వెహికిల్‌గా మార్చడం జరుగుతుందన్నారు.15 సంవత్సరాలు దాటిన వాహనాలపై స్క్రాప్ పాలసీని తీసుకొచ్చామని వివరించారు.చెట్లు చాలా అవసరం, సామాజిక బాధ్యతగా రోజువారీ కార్యక్రమాల్లో మొక్కలు నాటటం, పెంచడం చేసుకోవాలన్నారు.వాతావరణాన్ని కాపాడడానికి పర్యావరణ కాపాడడం మనందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమం లో నగర మేయర్ విజయలక్ష్మి,జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# వేడుకలకు వేళాయరా...

**-క్రిస్మస్,న్యూఇయర్ వేడుకలకు హోటళ్లు ముస్తాబు**

**-ఇతర రాష్ట్రాల నుంచి సెలబ్రిటీల ఆహ్వానం**

**-యువతను ఆకట్టుకునేందుకు వ్యాపారుల ప్రయత్నాలు**

**హైదరాబాద్,డిసెంబరు 20,ప్రభాతవార్త:** నగరంలో ముందుగానే క్రిస్మస్,న్యూఇయర్ వేడుకల అడావిడి మొదలైంది. ముందుగానే క్రిస్టమస్ పండుగ ఉండటంతో అన్ని హోటల్స్‌లో కేక్ మిక్సింగ్ తయారీతో ఆకట్టుకుంటున్నారు. కొందరు సెలబ్రిటీలను ఆహ్వానిస్తుండగా ,మరికొందరు సొంత చెఫ్‌లతో కేక్ మిక్సింగ్ తయారు చేస్తున్నారు. ప్రతిఏడాది డిసెంబర్ రెండో ఆదివారం క్యాండిల్ లైట్ సర్వీస్‌తో ప్రారంభంకాగా క్రిస్మస్ వేడుకలు నిత్యం చర్చిల్లో గీతాలాపనలతో మారుమ్రోగడుతున్నాయి. ప్రత్యేక సంగీతాలాపనతో నగరంలోని సికింద్రాబాద్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి, ఎస్పీజీ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. వేడుకలు అధికారికంగా ప్రారంభం కావడంతో షాపింగ్‌సందడి కూడా మొదలైంది. నగరంలోని షాపింగ్ మాల్స్‌లో రకరకాల క్రిస్మస్ ట్రీలు, స్టార్ డెకరేషన్ ఐటమ్స్ విద్యుత్ వెలుగులతో ఇప్పటికే కొనుగోలు దారులను ఆకట్టుకుంటున్నాయి. సినీతారలు, రాజకీయ ప్రముఖులు కేక్‌మిక్సింగ్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.మరోవైపు స్టార్‌హోటల్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లు కొత్త సంవత్సర వేడుకలను ప్రత్యేక నిర్వహించడానికి సన్నదమౌతున్నారు. డిసెంబర్ 31తో ఈసంవత్సరానికి ముగింపు పలికి నూతన ఏడాదికి స్వాగతం పలికేందుకు హోటల్స్ నిర్వాహకులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**ముందస్తుగా న్యూఇయర్ జోష్...**

నగరంలో న్యూఇయర్ వేడుకలు ప్రతిసారి అంగరంగ వైభవంగా జరుగుతాయి. నగరంలోని యువత పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పడానికి సిద్ధమైతుంది.ఈ అవకాశాన్ని మార్కెట్ చేసుకోవడానికి వివిధ వ్యాపార, వాణిజ్య వర్గాలు యువతను ఆకర్షించుకోవడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.బాలీవుడ్,టాలీవుడ్‌కు చెందిన స్టార్స్ తీసుకువచ్చి కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వనగరంగా ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న హైదరాబాద్‌కు రోజురోజుకూ క్రేజీ పెరుగుతుంది. దీంతో ప్రస్తుతం స్టార్ హోటల్స్, క్లబ్ హౌజ్‌లు న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడానికి సినిమా స్టార్లతో ముందస్తుగా అగ్రిమెంట్లు కుదుర్చుకునాన్నయని తెలుస్తుంది.

**క్రిస్మస్ వేడుకల్లో డ్రైఫ్రూట్స్‌కు ప్రత్యేక స్థానం..**

కేక్‌లు మిఠాయిల స్థానాన్ని డ్రైఫ్రూట్స్ ఆక్రమిస్తున్నాయనేది మార్కెట్ నిపుణుల మాట.నూతన సంవత్సర వేడుకల్లో డ్రైఫ్రూట్‌కు ఉన్నతాదాయ వర్గాలు రెడు దశాబ్దాల క్రితమే స్థానం కల్పించారు. సాధారణ మధ్యతరగతి ప్రజలు సైతం ఇదే బాట పట్టడం తాజా మార్పు. ప్రత్యేకంగా చిన్న బాక్స్‌ల్లో అలంకరించిన అంజూరాలు, కాజు, బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఖర్జూరాలతో ప్యాక్ చేస్తున్నారు. అనుబంధాలను పెంచడంతో పాటు ఆరోగ్య సందేశాన్ని మోసుకొస్తున్న డ్రైఫ్రూట్ గిఫ్ట్‌బాక్స్‌లకు పెద్దఎత్తున ఆదరణ లభిస్తుంది. పండుగ సీజన్‌ను దృష్టిలో హోల్‌సెల్ వ్యాపారులు టన్నుల కొద్ది సరుకు దిగుమతి చేసుకుంటున్నారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలనుండి లక్షల సంఖ్యలో డిజైన్ల బహుమతుల పెట్టెలు నగరానికి వస్తున్నాయి. ఆన్‌లైన్ ఆఫర్ల మోత మోగుతుండడంతో నగర వాసులు పెద్దఎత్తున ఆర్డర్లు ఇస్తున్నారు. కార్పొరేట్,ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుండి పెద్దఎత్తున ఆర్డర్లు వస్తున్నాయని వ్యా

## జిహెచ్ఎంసి కార్మికులకు వేతనాలు పెంచాలి : నర్సింహ్మా

మహాసభలో మాట్లాడుతున్న ఎం.నర్సింహ్మా

**సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను వేతనం 26 వేలకు పెంచుతూ సెలవులు అమలు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవనలో జరిగిన జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ 3వ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వమైన వారికి వేతనాలు పెంచి న్యాయం చేయాలని ఆయన కోరారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసురత్నం మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత, పదవి విరమణ చేసిన తరువాత బెనిఫిట్స్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సభకు బోడ్డుపల్లి కిషన్ అధ్యక్షత వహించగా నాయకులు కె.రవిచందర్, పి.వెంకటయ్య, జైపాల్‌రెడ్డి, కమతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ ట్రోఫి అండర్-18 కోచ్ రోనాల్డ్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని రంజిత్ ట్రోఫి అండర్-18 కోచ్ రోనాల్డ్ అన్నారు. నగరంలోని భాష్యం విద్యాసంస్థల విద్యార్థులు క్రికెట్ మ్యాచ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లో కూడా తమ ప్రతిభను కనబరచాలని అన్నారు. గెలుపు ఓటములతో కాకుండా తమ ప్రతిభను కనబరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఈఓ మార్కెండేయులు, ప్రిన్సిపల్ దుర్గాదేవిలు పాల్గొన్నారు.

### బ్యాక్‌లాగ్ పోస్టులను అమ్ముకుంటున్నవారిపై చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న మహిపాల్‌యాదవ్

**సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి, వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను అమ్ముకుంటున్న వారిపై తక్షణమే ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఎసి ఛైర్మన్ డా.మహిపాల్‌యాదవ్ డిమాండ్ చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో ప్రభుత్వ అధికారులు మధ్యవర్తులతో కుమ్మక్కైయి 15 లక్షల నుంచి 20 లక్షల రూపాయల వరకు అమ్ముకుంటున్నారనరి ఆయన ఆరోపించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ వికరాబాద్ జిల్లాలో బ్యాక్‌లాగ్ పోస్టులను అక్ర మంగా అడ్డదారిలో అధికారులు భర్తీ చేస్తున్నారని, ఈ అక్రమాలను వెంటనే అపాలని, లేకపోతే నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతారని హెచ్చరించారు. త్వరలో ఈ అక్రమాలపై సిఎం రేవంత్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీకి వివరాలను అందజేస్తామన్నారు. వికరాబాద్ జిల్లాతోపాటు అలాగే వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, నారాయణపేట తదితర జిల్లాల్లో ఈ అక్రమాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు చీమల జగదీశ్‌యాదవ్, రాఘవేంద్ర, సూరన్న, నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు

కూలగొట్టిన వాటర్ ట్యాంకులను పరిశీలిస్తున్న శ్రీశైలం గౌడ్

**కొంపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ప్రజల తాగు నీటి కోసం 2017లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ఎలాంటి సమాచారం అందించకుండా కాంట్రాక్టర్ కూలగొట్టిన తీరును మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ తీవ్రంగా ఖండించారు. అనంతరం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసి విద్యార్థులకు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హెడ్మాస్టర్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కావాలి గోపాల్, పూర్ణచంద్రరావు, అశోక్ రెడ్డి, దశరథ్, ఆంజనేయులు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి : కార్పొరేటర్

జలమండలి జిఎంకు వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కారానికి సహకరించాలని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ జలమండలి జిఎంకు వినతి పత్రం అందించారు. శుక్రవారం జిఎం సునీల్‌ను కలిసిన ఆమె వెస్ట్ వెంకటాపురం శివాలయం వద్ద మంచినీటి పైపులైను మార్పు, ప్రశాంతి నగర్‌లో యుజిడి పునరుద్ధరణకు సంబంధించిన అంశాలుపై చర్చించారు. సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని జిఎం హామీ ఇచ్చారని కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ తెలిపారు.

అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సిఐటియు నాయకులు

నిరసన తెలుపుతున్న సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ నేతలు

బోరబండ వీకర్‌సెక్షన్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్.

# అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన

**కొంపల్లిలో**

**కొంపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** పార్లమెంట్లో అత్యంత దారుణంగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కొంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ ప్రపంచ మేధావి అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితమంతా ఈ దేశం కోసం అంకితం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కించపరిచే విధంగా పార్లమెంట్లో కేంద్ర హోంశాఖ మంత్రి మాట్లాడడం అత్యంత దారుణమని అన్నారు తక్షణమే అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్యం, లక్ష్మయ్య, శ్రీను, దుర్గేష్, రాజు, స్వామి, పరశురాములు, యాదగిరి, అమృత బాలమణి, వసంత యాదమ్మ, శాంతి, ఎల్లమ్మ, మంజుల, స్వరూప, లలిత తదితరులు పాల్గొన్నారు.

**ముషీరాబాద్ చౌరస్తాలో...**

**ముషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా తక్షణమే క్షమాపణలు చెప్పాలని సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ కమిటీ ఆధ్వర్యంలో ముషీరాబాద్ చౌరస్తాలో అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శి ఎం.వెంకటేష్‌లు మాట్లాడుతూ అమిత్ షా తన వ్యాఖ్యలతో మనువాద దృక్పథాన్ని ప్రదర్శించారని విమర్శించారు. అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.దశరథ్, ఎం.మహేందర్, ఆర్.వెంకటేష్, వరలక్ష్మి, ఎం.మారన్న, జి.నరేష్ పాల్గొన్నారు.

**వీకర్ సెక్షన్ కాలనీలో**

**యూసుఫ్‌గూడ, డిసెంబరు 20, ప్రభాతవార్త :** పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రి అమీత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా బోరబండ డివిజన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అమిత్‌షా దేశరత్‌గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అశోక్, జైదీమ్ యాదగిరి, ఆనంద్ కుమార్, దేవేందర్, శేక్‌వళీ, కాసుల మహేష్, వెంకటేష్, కాశన్న, మహేందర్ గౌడ్, బాలరాజు గౌడ్, మున్న, కృష్ణ, కవిత, యాదమ్మ, లక్ష్మీనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రచనలు సమాజాభ్యుదయానికి ప్రతిబింబాలు : కే.వి.రమణచారి

**చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** మహిళా రచయిత్రుల రచనలు సమాజాభ్యుదయానికి ప్రతిబింబాలుగా నిలుస్తాయని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కే.వి.రమణ చారి అన్నారు. లేఖిని రచయిత్రులు సమిష్టిగా 74 మంది రాసిన కథలతో 'కథల లోగిలి' కవితా సంపుటి ఆవిష్కరణ సభ శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో పొత్తూరి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో 'సుడిగుండాలు' ఫేమ్ ప్రముఖ నాట్య కళాకారిణి డాక్టర్ ఆర్ ప్రసన్న రాణి, బుల్లితెర సీరియల్ రచయిత్రి కందాల ఉషారాణి, వంశీ సంస్థల నిర్వాహకులు వంశీ రామ రాజు, ,డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ కె.వి. రమణాచారి మాట్లాడుతూ ఒక రచయితకు పాఠకులు చదవడం వల్ల ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని అన్నారు. లేఖిని సంస్థను అత్తలూరి విజయ లక్ష్మి ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. 74 మంది కథలతో 'కథల లోగిలి' కవితా సంపుటి ఎంతో విలువైనదని అన్నారు. ఈ కథల లోగిలి ప్రచురణ లేఖిని ప్రతిష్టను పెంచింది అని, డాక్టర్ వాసా ప్రభావతి ప్రారంభించిన ఈ సంస్థ అత్తలూరి విజయలక్ష్మి ఎంతో అభివృద్ధి చేసారని పేర్కొన్నారు. ప్రముఖ సాహితి వేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ యద్దనపూడి సులోచనారాణి, వాసా ప్రభావతి వెలిగించిన దీపం లేఖిని సంస్థ అని, కథకు నారీమణులు సాధించిన గొప్ప గ్రంథం అని అన్నారు. ఒకప్పుడు కథ పురుషులపరమైతే నేడు నిస్సందేహంగా మహిళామణుల పరమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి గౌరీలక్ష్మి, నళిని ఎర్రా. కె. సరస్వతి, కామేశ్వరి, నండూరి సుందరీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

74 మంది రచయిత్రులు రాసిన కథలతో 'కథల లోగిలి' కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కే.వి.రమణచారి

## సందడిగా కొనసాగుతున్న హైదరాబాద్ బుక్‌ఫెయిర్

**ముషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన హైదరాబాద్ బుక్‌ఫేర్ సందడిగా కొనసాగుతోంది. శుక్రవారం రెండవరోజు దాదాపు 30వేల మంది పుస్తకాభిమానులు బుక్‌ఫేర్‌ను సందర్శించారని అధ్యక్షులు కవి యాకూబ్ తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించిన బాలోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సామాజిక సంబంధాలు ప్రాధాన్యం, కమ్యూనికేషన్ డెవలప్‌మెంట్ ఎలా మెరుగుపరచుకోవాలి అనే విషయాలను ఎం.పీ బసవరాజు వివరించారు. అనంతరం స్టోరీ స్పెల్లింగ్, మిమిక్రీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొక్కాపు వెంకటరమణ, కే.శాంతారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణలు: సాయంత్రం డాక్టర్ బోయి విజయభారతి వేదికపై సంగిశెట్టి శ్రీనివాస్ రచించిన నవారు-ముస్లిం సాహిత్య వ్యాసాలు పుస్తకాన్ని డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతలు మెర్సీ మార్గరేట్, పసునూరి రవీందర్, పుస్తక రచయిత సంగిశెట్టి శ్రీనివాస్, బుక్‌ఫేర్ అధ్యక్షులు కవియాకూబ్, అఫ్సర్, షాజాహనా, స్కైబాబా పాల్గొన్నారు.అనంతరం జరిగిన నచ్చిన,మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తక కార్యక్రమం మూడు సెషన్‌లుగా నిర్వహించారు. మొదటి సెషన్‌కు నందిని సిధారెడ్డి అధ్యక్షత వహించగా,రెండవ సెషన్‌కు సంగి శెట్టి శ్రీనివాస్,మూడవ సెషన్‌కు సజయ అధ్యక్షత వహించారు.

నవారు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు

### పేదలకు ఉచిత వైద్యం అందించటం అభినందనీయం

మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**ముషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వంతో పాటు కార్పోరేట్ వైద్య సంస్థలు మానవతా దృక్పథంతో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించటం అభినందనీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ డివిజన్‌లోని గంగపుత్ర సంఘం భవనంలో రోటరీ క్లబ్ హైదరాబాద్ ఈస్ట్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత దీన్ దయాశ్‌రెడ్డి సహకారంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, రోటరీ క్లబ్ అధ్యక్షులు టీఎంఎన్ చౌదరి, డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ ప్రసాద్, కార్యదర్శి రాదేశ్యాం, ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, నాయకులు డి.శివముదిరాజ్, శ్రీధర్‌చారి, సయ్యద్ అహ్మద్ భక్తియార్, టెంట్‌హౌస్ శ్రీనివాస్, ముచ్చకుర్తి ప్రభాకర్, సదా, బల్వంత్, సాంబ శివరావు, రజని, సత్యనారాయణ పాల్గొన్నారు.

### గ్యార్వీ ఉత్సవాలల్లో పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మతసామరస్యానికి ప్రతీకగా, హిందూ,ముస్లీంలలో సోదరభావాన్ని పెంపొందించే దిశగా గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషదాయకమని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గ్యార్వీపర్వదినాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఈద్గాలో నిర్వహించిన ఉత్సవాలల్లో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్,స్థానిక నాయకులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ ఏటా ముస్లీం మాసాల ప్రకారం..రబ్బీసాని మాసంలో దర్గా వద్ద గ్యార్వీ ఉత్సవాలను హిందూ,ముస్లీంలు మమేకమై ఘనంగా జరుపుకోవడం సంతోషదాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు కూన సత్యం గౌడ్, కావూరి ప్రసాద్, వాసు,నవీన్‌రెడ్డి,లక్ష్మీనారాయణ, నవాజ్,కైసర్,సయ్యద్,రహ్మాన్,సుల్తాన్,అబ్ధుల్,ఖలీల్, అలహాభక్ష,ముస్తాఫా,షఫీ,సోయల్ పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో భూమి కబ్జా అవాస్తవం

**స్పష్టం చేసిన అధికారులు**

**రెవెన్యూ, పోలీసు, హైడ్రా అధికారులతో సంయుక్త తనిఖీ**

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త**

హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్.10లో ఉన్న జలమండలి 2.20 ఎకరాల భూమి కబ్జాకు గురైందని వివిధ మాధ్యమాల్లో ప్రచారమైన విషయం అవాస్తవమని అధికారులు స్పష్టం చేశారు. ఈ భూమిని జలమండలితో పాటు రెవెన్యూ, హైడ్రా, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రెండు చోట్ల 2.20 ఎకరాల జలమండలి భూమి ఉందని తెలిపారు. ఒక దగ్గర ఎకరా భూమి ఉందని అక్కడ జలమండలికి చెందిన 6 ఎంఎల్ సామర్థం కలిగిన రిజర్వాయర్ ఉందని తెలిపారు. బంజారాహిల్స్ రోడ్ నం. 2, 10, 14 ప్రాంతాల ప్రజలకు ఇదే రిజర్వాయర్ నుంచి తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. దీనికి 150 మీటర్ల దూరంలో మరో 1.20 ఎకరాలు ఉందని చెప్పారు. అయితే ఇది రాళ్లతో కూడిన ఖాళీ స్థలం కావడంతో రెవెన్యూ అధికారుల చేత సర్వే నిర్వహించి స్పష్టమైన సరిహద్దులు కూడా ఏర్పాటు చేశామన్నారు. దీంతోపాటు ఈ స్థలంపై తెలంగాణ హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ సైతం ఉన్నట్లు వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకే అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని తెలిపారు. ఈ కబ్జా అంశంపై హైకోర్టులో అఫిడవిట్ సైతం దాఖలు చేస్తామని పేర్కొన్నారు

### ఎమ్మెల్సీ కవితకు మేర కులవృత్తి సంక్షేమ సంఘం వినతి

**హైదరాబాద్, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** మేర కుల వృత్తి మేరులకు ఉండాలని బిసిడినుంచి బిసిఏలోకి మార్చేవిధంగా కృషి చేయాలని ఎమ్మెల్సీ కవితను మేర కులవృత్తి సంక్షేమసంఘం ప్రతినిధులు కోరారు. ఈమేరకు శుక్రవారం అధ్యక్షులు వాడపల్లి మాధవ్ మేరు.ఆధ్వర్యంలో నాయకులు కర్నే శ్రీనివాస్, కొత్తపెల్లి వినోద్ కుమార్, దికొండ కవిత, ఓదల రమేష్‌పొడిశెట్టి రమేష్. తాళ్ల శ్రీధర్ తదితరులతో కలిసి ఎంఎల్‌సిని కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్‌లో స్కూల్ యూనిఫామ్ బట్టలు మేర కులస్తులు కుట్టడానికి గతంలో ఇచ్చిన జీవోల వల్ల 30 నుండి 50 శాతం వరకు మేరులకే ఆర్డర్లు వచ్చేవని కానీ కాంగ్రెస్ గవర్నమెంట్‌లో స్కూల్ యూనిఫామ్ బట్టలన్నీ అన్ స్కిల్డ్ టైలర్స్ మహిళా సంఘాలకు కుట్టే ఆర్డర్లు ఇస్తున్నారన్నారు. వారు సరిగా కుట్టగా పోవడం వల్ల వాటిని విద్యార్థులు వేసుకోకపోవడంతో అన్ని ఎంఈఓ ఆఫీసుల్లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంమిచ్చిన ఆర్డర్ ని తొక్కిపెట్టి కొత్త వారికి ఇవ్వడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని కావున ఈవిషయంపై అసెంబ్లీ,మండలిలో చర్చించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలోని అన్ని కులవృత్తులు సంఘాలు. బీసీఏలో ఉన్నాయని తమ మేర కులవృత్తి మాత్రం డి గ్రూప్‌లో ఉందన్నారు. కావున మేర కులాన్ని బీసీఏలోకి చేర్చే విధంగా కృషి చేయాలన్నారు.

### ప్రభుత్వ గుట్టలను కబ్జా నుంచి కాపాడాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవనక దేవేందర్

**సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** కోట్లాది రూపాయల విలువగల ప్రభుత్వ భూమిని (గుట్టలు) కొంత మంది కబ్జా చేసి మట్టిని విక్రయిస్తూ, రైతులను పోలాల్లోకి వెళ్ళనీయకుండా అడ్డుకుంటున్నారని తక్షణమే ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, శివసేని గూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవనక దేవేందర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివసేని గూడెంకు చెందిన కొంత మంది సర్వే నెంబరు 34లోని 18 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మట్టిని విక్రయిస్తున్నారని, ఇటాచి మిషన్లతో గుట్టలను ధ్వంసం చేస్తున్నారని, తహశీల్దార్, ఆర్ఐ, ఇతర సిబ్బంది కబ్జాదారులతో కుమ్మక్కై కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని గండికొడుతున్నారని చెప్పారు. ఈ మేరకు ఈ విషయంపై పలు మార్లు ఎంఆర్ఓ, ఆర్‌డిఓ, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తినా పట్టించుకోలేదని ఆయన తెలిపారు. తక్షణమే రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, కార్యదర్శి తదితర ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని భూమిని కాపాడాలని, భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, దీని వెనుక ఉన్న పెద్దల పేర్లును బయటపెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

### ఆంజనేయస్వామి దేవాలయం ఆదాయం రూ.2లక్షల10వేల330

**చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం హుండి లెక్కింపు శుక్రవారం జరిగింది. ఈ లెక్కింపు సందర్భంగా ఆలయానికి రూ.2లక్షల10వేల330 ఆదాయం లభించింది. ఆలయం పునర్నిర్మాణ కమిటటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం, ఇన్‌స్పెక్టర్ బి.సురేఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయని, ప్రత్యేక పూజలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆలయం ప్రధాన అర్చకులు బుగ్గా లక్ష్మీపతిశర్మ, కమిటీ సభ్యులు హరీష్, సుబ్బారావు, ఎన్.శ్యామ్,బాలకుమార్,అర్చకులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ నాయకులు సాయి కిరణ్‌ను బహదూర్‌పుర పోలీసులు ముందు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్న దృశ్యం

**చార్మినార్,డిసెంబరు 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని కిషన్‌బాగ్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్ అన్నారు.ఫార్ములా ఈ కార్ రేసింగ్ స్కామ్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కేటిఆర్‌పై ఏసిబి అధికారులు కేసు నమోదు చేసిన సందర్భంగా ముందు జాగ్రత్తగా బహదూర్‌పుర పోలీసులు శుక్రవారం కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ అక్రమ్,మహ్మద్ ఇస్మైల్ ,మహ్మద్ యూసుఫ్‌లను ముందు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనేమాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కేటిఆర్‌పై కేసు నమోదు చేసిందని, ఆరు గ్యారంటీలను అమలు చేయలేక కాంగ్రెస్ కేటిఆర్‌పై కక్ష సాధిస్తున్నదని తెలిపారు.మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పోలీసులు బిఆర్ఎస్ నాయకులను వదిలి పెట్టారు.

### నేడే శాంతావసంతా ట్రస్ట్ పుర

## హైదరాబాద్ టిఎన్‌జిఓ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

క్రీడా పోటీలు నిర్వహించిన టిఎన్‌జిఓ క్రీడాకారులు

**బేగంబజార్,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆద్వర్యంలో చేపట్టిన స్వామినాథమ్ క్రీడా పోటీలు గగహాన్ మహల్ మైదానంలో మూడవ రోజు కొనసాగాయి. మహిళాల ఆట పోటీలలో క్యారమ్స్, చెస్ పోటీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్‌కుమార్, కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, గజిటెడ్ ఉద్యోగుల హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణాయాదవ్, ప్రతినిధులు బి.శంకర్, కె.శ్రీనివాస్, ముకీం ఖురేషీ, ముస్తాఫా షరీఫ్, గీతా సింగ్, సుజాత, మొహమ్మద్ వహీద్‌ల తోపాటు కాగా కమర్షియల్‌జిల్లా అధ్యక్షులు జి.సుదర్శన్‌గౌడ్, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు కె.సందీప్‌కుమార్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగాక్రికెట్ టోర్నమెంట్‌లో కమర్షియల్ టాక్స్ టీమ్, బషీర్, రాజుయాదవ్ నాయకత్వంలో ఐజి రిజిస్ట్రేషన్ జట్టుపై విజయం సాధించారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు : ఎమ్మెల్యే మాధవరం

వాటర్ వర్క్స్ పైప్‌లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబరు 20, ప్రభాతవార్త**

ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కృషా చేస్తున్నామని కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తెలిపారు. మూసాపేట్ డివిజన్ చైతన్య బస్తీలో చాలా రోజులుగా ఉన్న కలుషిత మంచి నీటి సరఫరాకు మోక్షం లభించింది. స్థానికుల నుంచి తరచూ వస్తున్న విజ్ఞప్తుల మేరకు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పట్టుబట్టి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేత నిధులు మంజూరు చేయించారు. శుక్రవారం నూతన మంచి నీటి పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించి, ప్రజా అవస్థలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, తుకారాం, విష్ణు, రాజు, అయిలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ ఆక్రమణపై ఎన్ఎంసి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

రోడ్ ఆక్రమణ గురించి ఫిర్యాదు చేస్తున్న రేణుక ఎల్లమ్మ కాలనీవాసులు

**నిజాంపేట్, డిసెంబరు 20, ప్రభాతవార్త**

బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీలో రోడ్డును ఆక్రమించి నిర్మాణం జరుగుతున్న విషయాన్ని శుక్రవవారం రేణుక ఎల్లమ్మ కాలనీవాసులు కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు రోడ్డు ఆక్రమణ విషయంపై సమగ్ర నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు.

## వాసవి కన్స్ట్రక్షన్‌పై పిల్ దాఖలు చేసిన సతీష్...

**నిజాంపేట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో కోమటికుంట చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ నందు 8,9 బ్లాక్‌ల నిర్మాణం జరిగిందని గతంలోనే ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు బాచుపల్లి పోలీస్ స్టేషన్ నందు వాసవి కన్స్ట్రక్షన్‌పై కేసు నమోదు చేశారు. హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ఆధారంగా హెచ్ఎండిఏ సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో ఆకుల సతీష్ పిటిషన్ దాఖలు చేశారు. చెరువు అక్రమ నిర్మాణాలను గుర్తించడానికి చెరువులో అక్రమ నిర్మాణాలను గుర్తించడానికి జైంట్ సర్వే చేయాలని, ప్రభుత్వ చెరువులో ఎఫ్.టి.ఎల్ ల్యాండ్ బదలాయించే అధికారం అధికారులకు లేదని ఆయన తెలిపారు. కోమిటికుంట చెరువులో అక్రమ నిర్మాణాన్ని తొలగించి, చెరువులు కాపాడాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఇతర సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తూ హైకోర్టులో పిటిషనర్ ఆకుల సతీష్ హైకోర్టులో రిట్ పిటిషన్ (డబ్ల్యూపి 35954/2024) దాఖలు చేయడం జరిగింది.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గోల్నాకలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త**

అంబర్‌పేట నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని అంజిమాన్ బాడ, మాము పాన్ షాప్ లైన్‌లో 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. అంతకు ముందు స్థానిక బస్తీలో ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు అధికారులతో కలిసి పర్యటించారు. ప్రజలతో మాట్లాడి బస్తీలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా బస్తీలు, కాలనీలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో పార్టీలు, కులాలు, మతాలు ఉండవన్నారు. ఎక్కడ సమస్యలు నెలకొన్న నేరుగా తనను సంప్రదించి ఆయా అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు. ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండేలా స్థానిక పెద్దలు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తి కమిటీ సభ్యులు మరియు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# ఫీజురియంబర్స్‌మెంట్ నిధుల సాధనకై ఛలో హైదరాబాద్

**గోడప్రతులను ఆవిష్కరించిన బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్**

**ముషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ఫీరియంబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఇందిరాపార్కులో బీసీ విద్యార్థుల సమరశంఖారావం గోడ ప్రతులను ఆయన బీసీ విద్యార్థి సంఘాల నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కోర్సులు చేస్తున్న 12లక్షల మంది విద్యార్థులకు ఫీజుల రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్పు విడుదల చేయకపోవటంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజుల బకాయిలు విడుదల చేయకపోవటంతో విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయలేకపోతున్నారని, అదేవిధంగా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేక, కళాశాల యాజమాన్యాలు ఫీజు కట్టాలని విద్యార్థులను వేధిస్తూ ఉండటంతో విద్యార్థులు మానసికంగా వత్తిడికి గురవుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాటు ఫీజు బకాయిలు విడుదల చేయకుండా హరిగోస పెట్టిందని, అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టి కాంగ్రెస్‌కు పట్టం కట్టామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా పేద విద్యార్థులకు ఫీజులు ఇవ్వకపోవటంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు నాలుగువేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని, బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులు ప్రభుత్వమే భరించాలని, విద్య, వైద్యాన్ని జాతీయం చేయాలని, ప్రైవేట్ యూనివర్సిటీలలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్లతో జనవరి 8వ తేదీ హైదరాబాద్ ధర్నాచౌక్‌లో బీసీ విద్యార్థుల సమర శంఖారావం మహాసభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులంతా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆవిష్కరణ సభలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, జాజుల లింగం గౌడ్, పాలకూర కిరణ్, సూర్యతేజ, సాయిముదిరాజ్, చింతకింది స్వామి, అర్జున్, సాయిగౌడ్, భరత్, నగేష్, మధు, సంధ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మానవాళి కోసం లోకానికి యేసు క్రీస్తు : టీఏరెడ్డి

బోయిన్‌పల్లి సెంట్‌పీటర్స్ హై స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కంటోన్మెంట్, డిసెంబర్20ప్రభాతవార్త:** యేసు క్రీస్తూ సర్వ మానవాళి కోసం లోకానికి వచ్చారని, అందు వల్ల క్రిస్మస్ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని సెంట్‌పీటర్స్ హై స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ టీ.ఏ.రెడ్డి పిలుపునిచ్చారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్, బోయిన్‌పల్లిలోని సెంట్ ఫీటర్స్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ సమయంలో ప్రదర్శించే నక్షత్రం ప్రాధాన్యతను వివరించారు. ప్రేమ, క్షమ, పశ్చాత్తాపం వంటి విలువలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్ ఫీటర్స్ డైరెక్టర్ టీ.అరుణారెడ్డి, ప్రిన్సిపాల్ కె.సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా, నైపుణ్యాలు,క్రీడలు నిర్వహించారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ట్రోఫీ, మెమోంటో, పశంస పత్రాలు అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : రామకృష్ణ

4వ వార్డు గాంధీ కాలనీలో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న బోర్డు మెంబర్ రామకృష్ణ తదితరులు

**కంటోన్మెంట్, డిసెంబర్ 20ప్రభాతవార్త:** ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం 4వ వార్డు గాంధీ కాలనీలో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయ నున్న డ్రైనేజీ,మంచినీటి పైప్‌లైన్ పనులను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటోన్మెంట్ అభివృద్ధికి బిజెపి కట్టుబడి పనిచేస్తుందన్నారు. గత 10 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బోర్డు ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న సమ స్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయానంద్, రాజ్ మల్లేశ్, నాగభూషణ్ రెడ్డి, ప్రభాకర్, మహేశ్, బిఆర్ఎస్ నాయకుడు పనస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

చర్చి ఫాస్టర్లతో సమావేశమైన ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**అడ్డగుట్ట,డిసెంబరు 20ప్రభాతవార్త:** క్రిస్మస్ వేడుకలు ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వం లక్ష రూపాయలను గిఫ్టుగా అందజేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం తుకారాంగేట్‌లోని తన నివాసంలో కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని చర్చి ఫాస్టర్లు, ఫాదర్లతో సమావేశమైయ్యారు. నియోజకవర్గంలోని చర్చీలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైల్ నిలయం అంబేద్కర్ నగర్ షారోన్ మందిరం అధ్యక్షులు పి.యేసుదాస్‌లతో పాటు ఫాస్టర్లు పాల్గొన్నారు.

**2వ వార్డు రసూల్‌పురాలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శ్రీగణేష్**

కంటోన్మెంట్ 2వ వార్డు రసూల్‌పురాలోని గాస్పెల్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్‌సన్ రాజు, లడ్డూ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన అఖిల్‌కు సన్మానం**

**నాచారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** నిజాం కాలేజ్‌లో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో ఐవి రావు బాక్సింగ్ అకాడమీకి నాచారంకు చెందిన పి. అఖిల్ గోల్డ్ మెడల్ సాధించాడు. పంజాబ్‌లో జరుగబోయే ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్ షిప్‌కు ఆయన ఎంపికయ్యాడు. దీంతో స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ అఖిల్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టెకి రాజశేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, శ్రీనివాస్, ఖాదర్ యాకి తధితరులు పాల్గొన్నారు.

## మహానగరంలో నెలల తరబడి వెలగని విద్యుత్ దీపాలు : ఆనంద్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌గౌడ్

**గోషామహల్,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మహానగరంలో రాత్రి వేళ్లలో సక్రమంగా వీధిదీపాలు వెలగకపోవడంతో,తరుచుగా రహదారులపై ప్రమాదాలు జరుగుతున్నాయని,అంతేకాకుండా అంధకారంగా మారుతుంది. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌గౌడ్ ఆరోపించారు. ఈమేరకు గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహానగరంలో గత కొద్ది నెలల నుంచి రాత్రి వేళ్లలో వీధి దీపాలు వెలుగడం లేదన్నారు. దీనికి తోడు వీధి దీపాలను పర్యవేక్షించే జిహెచ్ఎంసి అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం లేదన్నారు. నగరంలో రాత్రి వేళ్లలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. మహానగర పాలక సంస్థ కమీషనర్ ఇలంబర్తి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పెండింగ్‌లోఉన్న కాంట్రాక్టర్లకు బిల్లులను చెల్లించి,ఉద్యోగులకు జీతాలు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహానగరపాక సంస్థ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కార్నివాల్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త:**

క్రిస్మస్ కార్నివాల్‌లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. వెస్ట్ వెంకటాపురం ఆఖరి బస్‌స్టాప్ వద్ద ఉన్న అల్వాల్ పాస్టర్స్ ప్రేయర్ ఫోలోషిప్ ఆద్వర్యంలో కార్నివాల్ జరిగింది. కార్నివాల్‌కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేతో పాటుగా కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌లు హాజరయ్యారు. క్రిస్టియన్ సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ప్రజా ప్రతినిధులు పాలు పంచుకున్నారు.

## సందడిగా ఎడ్ల సుధాకర్‌రెడ్డి నివాసం

అంబర్‌పేట చేనెంబర్‌లోని తన కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులతో అభినందనలు అందుకుంటున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త**

అంబర్పేట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆ పార్టీ నాయకులు, శ్రేణులతో సందడిగా గడిపారు. శుక్రవారం తన జన్మదినం సందర్భంగా అంబర్‌పేట చేనెంబర్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి, సుదీర్‌రెడ్డి, జనార్దన్, ప్రకాష్‌రెడ్డి, జేడీ రాహుల్, ప్రణీత్‌రెడ్డి, దయానంద్, నందు, లక్ష్మీ, శిరీషదేవి, రాజశేఖర్,సాయిపూర్ణ, షర్ఫ్, జైదేవ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

**ముషీరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ఎన్టీ రామారావు 100 అడుగుల స్మారక విగ్రహ ఏర్పాటు కోసం అడిగిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి, అనుమతి ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు అని అటువంటి మహనీయుని విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుచేసిన తెలుగు చలన చిత్రాలతో కూడిన ప్రదర్శనాలయం, తెలుగు జాతి కొరకు ఆయన చేసిన సేవలకు గాను ఒక పరిశోధనాలయం కూడా అక్కడే ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ఎన్టీఆర్ స్మారక లిటరేచర్ కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలియచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లహరి గ్రీన్‌పార్క్ లేఅవుట్‌లో ఎమినిటీస్, పార్కు స్థలాలు కాపాడాలి

**అక్రమ విక్రయాలు, అనుమతులు రద్దు చేయాలి: ఆకుల సతీష్**

**దుండిగల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక సంఘం పరిధి భౌరంపేటలోని లహరి గ్రీన్‌పార్క్ లేఅవుట్‌లో కాలనీ అవసరాలకు కేటాయించిన ఎమినిటీస్ స్థలాలు, పార్కు స్థలాలను పరిరక్షించాలని కోరుతూ ఆకుల సతీష్ శుక్రవారం కమీషనర్ సత్యనారాయణరావు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ భౌరంపేటలో 99ఎకరాల విస్తీర్ణంలో లహరి గ్రీన్‌పార్క్ పేరుతో లేఅవుట్‌ను వేశారు. లేఅవుట్‌లో 8.18 ఎకరాలు ఓపెన్ స్పేస్, 2.39ఎకరాలు కమర్షియల్ ఏరియా, 2768గజాలు ఎమినిటీస్ స్థలం, 28ఎకరాలు రహదారులు, 60ఎకరాలు ప్లాటింగ్(865ప్లాట్లు)ఏరియా చూపుతూ హరిబాబు తదితరులు వెంచర్ చేశారు. ఇదే వివరాలు గ్రామపంచాయతీకి, హెచ్ఎండిఏ అందజేశారన్నారు. ఒక్కసారి ప్లాటింగ్ అయిన తరువాత లేఅవుట్‌లోని ఓపెన్‌స్పేస్, కమర్షియల్ ఏరియాకి సంబంధించి అభివృద్ధి, అమ్మకాలు, లీజు తదితర వ్యవహారాల అధికారం పూర్తిగా అసోసియేషన్‌కు మాత్రమే ఉంటాయి. అయితే ఇందుకు విరుద్ధంగా వెంచర్ వేసి హరిబాబు తదితరులు లేఅవుట్‌లోని ఎమినిటిస్ స్థలం 2314గజాలు అక్రమంగా విక్రయాలు జరిపారు. కొనుగోలుదారులు అనుమతులు పొంది ఎమినిటీస్ స్థలంలో నిర్మాణం చేపట్టారు. ఇలా లేఅవుట్‌లోని అసోసియేషన్ చెందాల్సిన ఎమినిటీస్, పార్కు

కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్ తదితరులు

స్థలాలను అక్రమంగా విక్రయాలు జరుపుతున్నారు. ఇట్టి స్థలాలపై గతంలో పూర్తి ఆధారాలతో పురపాలిక కమీషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా పలు పార్కు స్థలాల్లో బోర్డులు పెట్టించారు. అయితే పార్కు విస్తీర్ణం మొత్తం శుభ్రం చేసి కంచె ఏర్పాటు చేయలేకపోయారు. ఆక్రమణలకు గురైన పార్కు, కమర్షియల్ స్థలాల్లో వెలసిన నిర్మాణాలపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికైనా కమీషనర్ స్పందించి పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆక్రమణలపై చర్యలు తీసుకోవడంతో పాటు పార్కు, ఎమినిటీస్, కమర్షియల్, ఓపెన్‌స్పేస్ స్థలాలకు కంచె, బోర్డులు ఏర్పాటు చేసి పరిరక్షించి ప్రజావసరాలకు వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో పీసరి క్రిష్ణారెడ్డి, సువాసినిశక్తి, అరుణ్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

## అండర్-16 క్రికెట్ జట్టును అభినందించిన బండ్లగూడ మేయర్ లతాగౌడ్

**నార్సింగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** ఈ నెల 27.వ,తేదీ నుంచి 31.వ,తేదీ వరకు బెంగుళూరు, అనంతపూర్‌లలోని మైదానాల్లో 2020.అండర్-16 క్రికెట్ టోర్నమెంట్ జరుగబోతుంది. ఈ టోర్నీలో న్యూజీల్యాండ్ దేశానికి సంబంధించిన అండర్-16 జట్టు పాల్గొనబోతుంది. ఈ టోర్నమెంట్‌కు రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ కార్పోరేషన్‌లోని రాఘవేంద్ర స్పోర్ట్స్ ఎస్టేట్ అండ్ పికె స్పోర్ట్స్ నుంచి ఓ జట్టు ఎంపికైంది. బండ్లగూడ నుంచి బెంగుళూరు, అనంతపూర్‌లలో జరిగే టోర్నమెంట్‌లలో ఆడేందుకు ఎంపికైన జట్టు సభ్యులను శుక్రవారం మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్‌కు మంచి క్రేజ్ ఉందని, చదువులతో పాటు ఇష్టమైన ఆటలలో కూడా చిన్నారులకు శిక్షణ ఇప్పిస్తే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. చదువుల్లో రాణించని వారిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్నచూపు చూడవద్దని, ప్రతీ పిల్లాడిలో ఓ ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. ఒక రంగంలో వెనుకబడిన వారు మరో రంగంలో

అండర్ -16న్యూజిల్యాండ్ క్రికెట్ జట్టుతో తలపడేందుకు ఎంపికైన జట్టును అభినందిస్తున్న బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ లతాగౌడ్.

రాణించే అవకాశం ఉంటుందని, తల్లిదండ్రులు తమ బిడ్డలను పుస్తకాల పురుగుల్లా మార్చకుండా ఆటలలో కూడా అవకాశం కల్పించాలని సూచించారు. క్రీడల వలన ఎదిగే వయసులో ఉన్న చిన్నారులలో శారీరక, మానసిక వికాసం పెరుగుతుందన్నారు. చురుకుదనం పెరిగి చదువుల్లో కూడా టాపర్లుగా నిలుస్తారని తెలిపారు. చదువు ఒక్కటే జీవితం అన్న విధంగా చాలా మంది తల్లిదండ్రులు వ్యవహరిస్తుంటారని, అలాంటి దృక్పథంను మార్

## హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి : సుజాత నాయక్

నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

**వనస్థలిపురం డిసెంబరు20.ప్రభాతవార్త :** ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించినట్లు తెలిపారు. హనుమాన్ నగర్ భాగ్యనగర్ కాలనీ పేస్ 1 శ్రీరమణ కాలనీ ఫేస్ 1 లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. మరిన్ని సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆస్మాన్ ఘాడ్ విద్యుత్ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విద్యుత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు నిర్వహిస్తున్న ఎస్ఇ సోమిరెడ్డి, డిఇ విష్ణువర్ధన్ రెడ్డి, బిషప్ తిమోతి తదితరులు

**మలక్ పేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఇ సోమిరెడ్డి, ఆస్మాన్ ఘాడ్ విద్యుత్ శాఖ డిఇ విష్ణువర్ధన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆస్మాన్ ఘాడ్ విద్యుత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా ఎస్ఇ సోమిరెడ్డి, డిఇ లు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీధర్, రాంబాబు, ఫర్హత్ అలీ తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అందరి జీవితాలలో వెలుగులు ప్రసాదించాలని పేర్కొన్నారు. పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన రాక్ చర్చి పాస్టర్ బిషప్ తిమోతి మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు నిర్వహించి భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏఓ చంద్రుడు, ఏఈలు సత్యనారాయణ, ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ బాబు, నిర్వాహకులు జయపుత్ర, ప్రేమ్ విజయ్, తైసిన్, రామకృష్ణానంద్, రాజశేఖర్, రామకృష్ణ , రాము, విజయ్, దాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం : చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ

**మలక్ పేట ,డిసెంబర్ 20, ప్రభాతవార్త:** మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ లో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు చైర్మన్ చేకోలేకర్ లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మలక్ పేట లో ఆమె టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సమస్యల పరిష్కరమే ధ్యేయం : లచ్చిరెడ్డి

బి.టి.రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం డిసెంబరు 20,ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ నుంచి ఎస్ఫ్ కాలనీలో వేస్తున్న రోడ్లను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,జిహెచ్ఎంసి ఎఈ రాజ్ కుమార్‌తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత పాటించాలని, లెవెల్స్ సరిచూచుకుంటూ కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆరె వెంకట్ రెడ్డి,నిట్టు కృష్ణ ప్రధాన కార్యదర్శి,చప్పిడి సత్యనారాయణ సహాయ కార్యదర్శి వెంకటేష్ గుప్తా,సుశీల్ కుమార్ మరియు వర్కింగ్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్యనిర్వాణాధికారి ఎన్.లావణ్య

**సైదాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో దాతల సహకారంతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. దాత ముఖేష్ సహకారంతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో నూతన గ్రానైట్ ఫ్లోరింగ్ పనులను, శ్రీ విశ్వనాథ ఆలయం లోపల దాత గూడూరు సంజయ్ సహకారంతో గ్రానైట్ ఫ్లోరింగ్ పనులను, దాత అంకంగారి సోమలింగం గౌడ్ సహకారంతో ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి దేవాలయం అంతటా నీటి సరఫరాకై పైపులైన్ ఏర్పాటు పనులను, దాత వై.శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో హోమ శాలలో గ్రానైట్ ఫ్లోరింగ్ పనులను దేవాలయ కార్యనిర్వాణాధికారి ఎన్.లావణ్య శుక్రవారం ప్రారంభించారు.

## ఘనంగా సత్యనారాయణస్వామి ఆలయ కమిటి ప్రమాణ స్వీకారోత్సవం

**ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి నూతన కమిటి ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్‌గా కోట్ల నరసింహారెడ్డి, సభ్యులుగా పూస సత్తయ్య, అన్నమనేని జగదీష్‌కుమార్, జి.విజయ భాస్కర్, ముత్యాల బాబు, బుల్లెట్ అశోక్, కనెబోయిన అంబిక ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, పార్టీ కోసం పనిచేసిన వారికి తగు గుర్తింపు ఇస్తున్నామని తెలిపారు. ఆలయం అభివృద్ధికి కొత్త కమిటి నేతలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి విజయభారతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, బి.సుధాకర్‌రెడ్డి,



రామంతాపూర్ మల్లికార్జునస్వామి ఆలయ కమిటి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

బి.మోహన్‌రెడ్డి, సి.రఘుపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎం.డి.రఫీక్, గణేష్‌నాయక్, సుర్వి మురళీగౌడ్, తవిడబోయిన గిరిబాబు, కాపర్తి మోహనకృష్ణ, శాగ శ్రీధర్, వినోద్ గౌడ్, గరిక సుధాకర్,నామ్ రాజిరెడ్డి, సందీప్, జిల్లు, సచిన్, సంద్యారాణి, శోభ, గాయత్రి, వినోద్,చింటూ, అశోక్,ఎర్వ అశోక్,జంగయ్య, నరసింహా పాల్గొన్నారు.

## అమిత్ షా ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**మన్సూరాబాద్ , డిసెంబర్ 20 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత. కోట్లాదిమందిబడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను నిండు పార్లమెంటు (రాజ్యసభ )భవనంలో అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా కోట్లాదిమంది ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ప్రధానమంత్రి మోడీ కలగజేసుకొని అమీషాను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులుబేర బాలకిషన్ డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గ మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు నాలుకల నర్సింగరావు. జనరల్ సెక్రెటరీ జంగిలి కిషన్.. ఉపాధ్యక్షులు చెంగల్ చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి ఎల్బీనగర్ నియోజకవర్గం మాలలు నిరసన తెలిపారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బేర బాలకిషన్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల ముందే భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారులకు తీసుకొని వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారంలో చెప్పిన విషయాన్ని ఇప్పటికైనా కొట్లాదిమంది దళితులు కళ్ళు తెరిచి చూడాలని.. దళితులందరూ ఐక్యంగా ఉండకూడదని తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ పేరుతో చిచ్చుపెట్టి రాజకీయాలు చేసి తమాషాలు చూస్తున్నారని..



ఎల్బీనగర్‌లో ఆందోళన చేస్తున్న బేర, ఇతర మాల సంఘాల నాయకులు

30 సంవత్సరాలుగా దళితుల ఐక్యత కు విఘాతం కలగ కూడదని మాలలు మౌనం వహించినారని దీనిని అలుసుగా తీసుకొని బిజెపి మనువాదులు అండతో మాలల మీద దుష్ప్రచారం చేస్తున్నారని.. దీన్ని తెలంగాణలో ఉన్న యావత్ మాల సంఘాలన్నీ ప్రజలకు వాస్తవాలు చెప్పి ఏకం అవ్వాలని ఆయన కోరారు .ఈ యొక్క కార్యక్రమంలో.. ఎల్బీనగర్ నియోజకవర్గం మాల సంఘాల జేఏసీ నాయకులు గంగం శివశంకర్.. కట్ట వెంకటేష్. మిద్దెల నరసింహ నల్లాల కుమార్. సంతోష్.. మొగిళ్ళ మల్లేష్..రామకృష్ణలతో పాటు వందలాది మంది పాల్గొని అంబేద్కర్ కు పాలాభిషేకం నిర్వహించి అమిత్ శాను కేంద్ర హోం మంత్రి పదవి నుండి వెంటనే బర్త్ రాఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు

## కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వ పథకాల సమాచారం ఇవ్వాలి : కోట్ల శ్రీనివాస్

**సైదాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి యాకుత్‌పుర నియోజకవర్గంలో అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులకు సమాచారం ఇవ్వక పోవడం సరైన విధానం కాదని హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ అన్నారు. సైదాబాద్ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం క్రికెట్ కప్, సిఎం రిలీఫ్ ఫండ్, ఆరు గ్యారంటీలు, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలకు సంబంధించి స్థానిక కాంగ్రెస్ నాయకులకు అధాకారులు తప్పని సరిగా సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత స్థానిక కాంగ్రెస్ నాయకులపై కూడా ఉంటుందన్న విషయాన్ని అధికారులు విస్మరిస్తున్నారని అన్నారు. యాకుత్‌పుర నియోజకవర్గంలో అధికారుల తీరు ప్రభుత్వానికి, పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందన్నారు. అధికారు

సైదాబాద్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కోట్ల శ్రీనివాస్

లు ఇప్పటికైనా తమ తీరును మార్చుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రభుత్వ పథకాల సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కోట్ల లడ్డూ పటేల్, ఎస్సి సెల్ కన్వీనర్ నాగిళ్ల శ్రీరాములు, నాయకులు డి.కృష్ణ పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ నాయకుల నిరసన

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు నిండు సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ఆదేశాల మేరకు, మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సబ్యులు దేప భాస్కర్‌రెడ్డి సూచనల మేరకు ఎన్టీఆర్‌నగర్‌లోని డాక్టర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షా బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని, కేంద్ర మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, తల్లాటి రమేష్‌నేత, సురేందర్‌రెడ్డి, ఎన్ఎస్యుఐ శివ, దుబ్బాక శేఖర్, దోర్నాల చంద్రమౌళి, అక్బర్, ప్రేమ్‌నాయక్, మహమ్మద్, దక్కియార్ నాయక్, లింగస్వామిగౌడ్, జెల్ల జగన్నాథం, పటేల్, క్రిష్ణయ్య, శ్యామ్ గౌడ్, షఫి, శ్రీధర్, నానునాయక్, శ్యామ్‌సుందర్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

**బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో**

**సరూర్‌నగర్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై సాక్షాత్తు పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాగడాలతో ర్యాలీకి వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బడంగ్‌పేట్ సర్కిల్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, నాయకులు రవికాంత్‌రెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, సూర్ణ గంటి విజయ్‌కుమార్, భాస్కర్, బాలశివుడు, సాయి, రంజిత్ తదితరులతో పాటు కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాగడాలతో నిరసన వ్యక్తం చేస్తున్న చిగిరింత దయాసాగర్‌రెడ్డి,మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ నేతలు

## పార్కుల అభివృద్ధికి చర్యలు : కార్పొరేటర్

చిల్డ్రన్ ప్లే ఎక్విప్‌మెంట్స్ పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

**సైదాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ పరిధిలోని పార్కులను అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎస్‌బిహెచ్ ఎ కాలనీ, ఎస్‌బిహెచ్ సి కాలనీ పార్కులలో చిల్డ్రన్ ప్లే ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటును పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని పార్కులను అభివృది చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిరణ్ కుమార్, సూపర్‌వైజర్ రవి, మహేష్, స్థానికులు ఎం.ఎన్.చారి,అచ్యుతరావు పాల్గొన్నారు.

## క్రీడలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి -ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** క్రీడలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని హయాద్‌నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ పేర్కొన్నారు. బిఎస్ఆర్ క్రీడా మైదానంలో భాష్యం పాఠశాల ఎల్బీనగర్ జోన్ లోని ఏడు శాఖల విద్యార్థులతో క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీనియర్ జూనియర్ విభాగంలో పోటాపోటీగా జరిగిన క్రికెట్ క్రీడలలో ఆర్కేపురం భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన ద్వారా ప్రథమ బహుమతిని సాధించారు. జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతిని కూడా గెలుపొందారు. తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన ద్వారా పోటీలో గెలుపొందడంతో పాఠశాల జడివో అంకమ్మరావు విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు శారీరక మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పారావు, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటాలి పర్యావరణాన్ని రక్షించాలి : చింతల

మొక్క నాటుతున్న అరుణాసురేందర్ యాదవ్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని సాయినగర్ రోడ్‌నెంబర్-6/బిలో వనమహోత్సవం సందర్భంగా అమ్మపేరుతో కార్పొరేటర్ శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నేను అమ్మ పేరిట ఒక మొక్క నాటాను, మీరు కూడా మీ అమ్మకి గుర్తుగా ఒక మొక్కను నాటాలని కోరారు. ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలంటే కావలసింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు అని, అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ వాసులు మల్లారెడ్డి, సిద్దలా ఐలయ్య, దేవుడి నరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, కిష్ణమూర్తి ,సత్తయ్య, యుగంధర్ రెడ్డి, మహేందర్‌యాదవ్, సత్యం, హార్టికల్చర్ ఏఈ మేధ, మానస కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్ రహదారిలో పూలకుండీల ఏర్పాటు : చేతన**

**ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** రామంతాపూర్ ప్రధాన రహదారిలో డివైడర్ మధ్యలో పూల కుండీలు ఏర్పాటు చేసినట్లు కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రహదారి వెంట ఏర్పాటు చేసిన పూల కుండీలను ఆమె పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పూల కుండీలను సంరక్షించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులకు అహ్లాదకరంగా ఉండేందుకు వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు వీటిని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యుబిడి మేనేజర్ నరసింహారావు, బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, ఎన్.సుమన్‌రావు, చెల్లోజు ఎల్లాచారి, పి.హనుమంతరావు, శంకర్, సూపర్‌వైజర్ నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ అధ్యక్షురాలుగా పఠాన్ శాజిత

కార్యక్రమంలో పాల్గొన్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, దాసరి జయప్రకాష్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** బూత్ కమిటీ ఎన్నికలు సంఘటన పర్వ్ లో భాగంగా నిర్వ హించిన కార్యక్రమంలో బూత్ అధ్యక్షులుగా పఠాన్ శాజితని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొటర్ బద్దం ప్రేమ్ మహేశ్వరరెడ్డి, డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాశ్,జిల్లా అధికార ప్రాతినిధి నీలా ఆనంద్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, మహిళా మోర్చా ప్రతినిధి మాజీ బూత్ అధ్యక్షురాలు గంగిరెడ్డి సిరిరెడ్డి బూతుకమిటి నూతన కమిటిసబ్యులు పాల్గొన్నారు.

## బ్యాంక్ కాలనీలో డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి : బన్నాల గీత

బ్యాంక్ కాలనీలో డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ బ్యాంక్ కాలనీలో చేపట్టిన బాక్స్‌డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పలువురు అధికారులతో కలిసి ఆమె డ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు నత్తనడకన జరుగుతున్నాయని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. కాగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే పనులు సంవత్సరాలుగా సాగుతున్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు వంద కాలనీలకు రాకపోకలు సాగించే ఈ రహదారిలో రెండు నెలలుగా నత్తనడకన సాగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో డిఇ వినీల్‌గౌడ్, ఎఇ వినీత్‌రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్,శ్యామ్, రవీందర్‌గౌడ్, షపీ, హనీష్ పాల్గొన్నారు.

## రామంతాపూర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి : శ్రీవాణి

బస్సు సౌకర్యం పునఃరుద్ధరించాలని వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** రామంతాపూర్‌కు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి శుక్రవారం ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు రామంతాపూర్ నుంచి వెళ్లాల్సిన ఆర్‌టిసి బస్సును కరోనా కారణంగా నిలిపివేశారని, అప్పటి నుంచి బస్సు సౌకర్యం కల్పించడం లేదని, దీంతో పలువురు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకుని తిరిగి బస్సును ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. దీనిపై అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంత వరకు పార్టీకి ప్రజలకు సేవలందిస్తా: శంకర్‌రెడ్డి

శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న భారత జాగృతి సంస్థ ప్రతినిధులు

**సరూర్‌నగర్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఊపిరి ఉన్నంత వరకు రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు, పార్టీకి సేవలందిస్తానని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి స్పష్టం చేశారు. మూడున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో 